RNI No: APTEL /25/A2860

# సీమ వార్త సాయంకాలం

అనంతపురం | సంపుటి : 1 | సంచిక : 84 | పేజీలు : 4 | శుక్రవారం 25 సెప్టెంబర్ 2026 | ఎడిటర్ : బీరే ఈశ్వరయ్య | వెల : 2/-



## జమ్మూకశ్మీర్‌కు పూర్తి రాష్ట్ర హోదా పునరుద్ధరించాలి

శాసనసభలో సీఎం ఒమర్ అబ్దుల్లా తీర్మానం

పూర్తి రాష్ట్ర హోదా కోసం అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టిన ఒమర్ అబ్దుల్లా

రాష్ట్ర హోదా ఇస్తామని మోదీ స్వయంగా హామీ ఇచ్చారన్న సీఎం

వెంటనే పూర్తి రాష్ట్ర హోదాను కల్పించాలని కేంద్రాన్ని కోరిన వైనం

# పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలి



- ఏపీలో వర్ష బీభత్సం.. అధికారులకు మంత్రి అచ్చెన్నాయుడు కీలక ఆదేశాలు
- తీవ్ర వాయుగుండం వల్ల రాష్ట్రంలో పంట నష్టంపై తక్షణ అంచనాకు ఆదేశం
- పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని అధికారులకు సూచన
- ప్రభావిత జిల్లాల కలెక్టర్లతో మంత్రి అచ్చెన్నాయుడు టెలీకాన్ఫరెన్స్
- పొలాల్లోని నీటిని తొలగిస్తూనే, భవిష్యత్తు కోసం నిల్వ చేయాలని దిశానిర్దేశం

**అమరావతి**

తీవ్ర వాయుగుండం ప్రభావంతో రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు, ఈదురుగాలుల వల్ల జరిగిన పంట నష్టాన్ని తక్షణమే అంచనా వేయాలని అధికారులను ఆదేశించినట్లు ఏపీ వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. దెబ్బతిన్న రహదారులు, ఇతర మౌలిక సదుపాయాల పునరుద్ధరణ పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని స్పష్టం చేసినట్టు ఆయన వెల్లడించారు. క్షేత్రస్థాయిలో రైతులకు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సంబంధిత - మిగతా3లో

- టోరెంట్, వెల్ స్పన్, ఆస్ట్రల్.. అహ్మదాబాద్‌లో రెండో రోజు కూడా నారా లోకేశ్ బిజీబిజీ
- అహ్మదాబాద్ పర్యటనలో పారిశ్రామిక దిగ్గజాలతో మంత్రి లోకేశ్ వరుస సమావేశాలు
- క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టుల కోసం ఏపీని ఎంచుకోవాలని టోరెంట్ గ్రూప్‌కు పిలుపు
- విశాఖలో టైర్ల తయారీ, డేటా సెంటర్ల ఏర్పాటుపై పలు సంస్థలతో కీలక చర్చలు
- కాకినాడ, నెల్లూరులలో ఇండస్ట్రియల్ పార్కులు, రిఫైనరీలు స్థాపించాలని విజ్ఞప్తి
- లోకేశ్ ప్రతిపాదనలను పరిశీలిస్తామని సానుకూలంగా స్పందించిన కంపెనీలు

# రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయం



**అమరావతి**

ఏపీకి పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ఐటీ, ఎలక్ట్రానిక్స్, విద్యా శాఖల మంత్రి నారా లోకేశ్ విస్తృత పర్యటనలు కొనసాగిస్తున్నారు. గుజరాత్ లోని అహ్మదాబాద్ టూర్‌లో భాగంగా రెండో రోజైన శుక్రవారం ఆయన పలు పారిశ్రామిక దిగ్గజాలతో సమావేశమయ్యారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా ఏడు ప్రముఖ సంస్థల అధిపతులు, ప్రతినిధులతో చర్చలు జరిపారు. క్లీన్ ఎనర్జీ, ఫార్మా, టెక్స్‌టైల్స్, మౌలిక సదుపాయాలు, డేటా సెంటర్లు, తయారీ వంటి కీలక రంగాల్లో ఏపీలో ఉన్న అవకాశాలను వారికి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు, అందిస్తున్న ప్రోత్సాహకాలను తెలియజేసి, పెట్టుబడులు పెట్టాల్సిందిగా ఆహ్వానించారు. లోకేశ్ ప్రతిపాదనలపై కంపెనీల ప్రతినిధులు సానుకూలంగా స్పందించి, వాటిని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు.

క్లీన్ ఎనర్జీలో ఏపీని ఎంచుకోండి: టోరెంట్ గ్రూప్‌తో లోకేశ్

ఫార్మా, పవర్ రంగాల్లో అగ్రగామిగా ఉన్న టోరెంట్ గ్రూప్ చైర్మన్ సమీర్ మెహతా, ఇతర డైరక్టర్లతో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. రాష్ట్రంలోని ఫార్మా క్లస్టర్లలో ఏపీఐ, ఇంటర్మీడియట్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించాలని కోరారు. ముఖ్యంగా, పునరుత్పాదక ఇంధన రంగంలో టోరెంట్ గ్రూప్ ప్రణాళికలను ప్రస్తావిస్తూ.. సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఏపీ అనువైనదని తెలిపారు. పంప్డ్-స్టోరేజ్, గ్రీన్ హైడ్రోజన్ వంటి క్లీన్ ఎనర్జీ ప్రాజెక్టులకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై సమీర్ మెహతా స్పందిస్తూ.. 2030 నాటికి 10 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని సాధించడమే తమ - మిగతా3లో

# దశాబ్దంలో తొలిసారి తగ్గిన వరి ఉత్పత్తి



- బియ్యం ధరలపై పెను ప్రభావం?
- దశాబ్ద కాలంలో తొలిసారిగా భారతదేశంలో వరి ఉత్పత్తి తగ్గింది.
- ఎల్‌నినో ప్రభావం, రుతుపవనాల లోటు దీనికి ప్రధాన కారణం
- దేశీయ సరఫరా, బియ్యం ధరలు, భవిష్యత్ ఎగుమతులపై తీవ్ర ప్రభావం
- ఖరీఫ్ సాగు విస్తీర్ణం తగ్గగా, నిల్వలు కొంత ఆశను కల్పిస్తున్నాయి

**హైదరాబాద్**

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక బియ్యం ఉత్పత్తి చేసే దేశంగా, భారీ ఎగుమతులతో "అన్నపూర్ణ"గా పేరొందింది. అయితే, దశాబ్ద కాలంలో తొలిసారిగా దేశంలో వరి ఉత్పత్తి తగ్గడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ పరిణామం బియ్యం ధరలను అనూహ్యంగా పెంచింది, దేశీయ సరఫరా, భవిష్యత్ ఎగుమతులపై పెను ప్రభావం చూపనుంది. వర్షాలు సరిగ్గా పడకపోవడం, ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉండటం వరి సాగుకు ప్రధాన విఘాతంగా మారింది. సాధారణంగా భారతదేశంలో ఏటా 150 నుంచి 154 మిలియన్ టన్నుల వరి ఉత్పత్తి అవుతుంది. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, తెలంగాణ, పంజాబ్ రాష్ట్రాలు అధికంగా వరిని సాగు చేస్తాయి. ప్రపంచ బియ్యం ఎగుమతుల్లో భారతదేశ వాటా - మిగతా3లో



# గంగమ్మ ఒడికి మహాగణపతి

- ప్రశాంతంగా ముగిసిన నిమజ్జనం
- హుస్సేన్‌సాగర్‌లో ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనం పూర్తి
- 69 అడుగుల పంచముఖ గణపతిగా దర్శనమిచ్చిన విగ్రహం
- క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు నిమజ్జనం
- పటిష్ఠ బందోబస్తు నడుమ ప్రశాంతంగా ముగిసిన వేడుక

## వరదనీటిలో కొట్టుకుపోయిన ఎమ్మెల్యే కూన రవికుమార్, జిల్లా కలెక్టర్, ఎస్పీ.. కాపాడిన ఎన్డీఆర్ఎఫ్





- వాయుగుండం కారణంగా ఉత్తరాంధ్రలో కుండపోత వర్షాలు
- వరద పరిస్థితిని సమీక్షించేందుకు వెళ్లిన ఎమ్మెల్యే, కలెక్టర్, ఎస్పీ
- వరదలో చిక్కుకున్న గర్భిణీని రక్షించిన ఎన్డీఆర్ఎఫ్

## ఓట్ల తొలగింపుపై బీజేపీ కుట్ర..



- మహేశ్‌కుమార్ గౌడ్ సంచలన ఆరోపణలు
- అర్హులైన ఓటర్లకూ నోటీసులిస్తున్నారని విమర్శ
- గతంలో పలుమార్లు ఓటు వేసిన వారినీ ఇబ్బంది పెడుతున్నారని ఆరోపణ
- సీఈసీ పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవాలని డిమాండ్
- అర్హులందరికీ ఓటు హక్కు ఉండాలన్న మహేశ్ గౌడ్



# స్టాలిన్ గారూ, ఈ కేసుపై నోరు విప్పండి

వీరమణి లైంగిక వేధింపుల కేసుపై నోరు విప్పాలన్న విజయ్

డీఎంకే హయాంలోనే కేసును తొక్కిపెట్టారని తీవ్ర ఆరోపణలు

ఈ విషయంలో డీఎంకే, ఏఐఏడీఎంకే కుమ్మక్కయ్యాయని విమర్శ

ఉప ఎన్నికల ప్రచారంలో స్టాలిన్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేసిన సీఎం విజయ్

శుక్రవారం 25 సెప్టెంబర్ 2026

సీమ వార్త

# సాయంకాలం

అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా

మహిళలను పారిశ్రామికవేత్తలుగా

## తీర్చిదిద్దడమే లక్ష్యం

విజయవాడలో తొలిసారి నేషనల్ సరస్ ప్రదర్శన

ఏర్పాట్లను పరిశీలించిన కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్

మహిళా సంఘాల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెట్ సౌకర్యం కల్పించడమే లక్ష్యమని వ్యాఖ్య







# లాండాడర్లో ....

# కాఖీల కర్తవ్యం బేష్ ..!!

....శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులే కీలకంలి

రాష్ట్ర బీసీసంక్షేమ శాఖ మంత్రి సవిత.

కష్టమొచ్చినా, భయం కలిగినా పోలీసుల కోసం చూస్తాం.

ఖాకీ డ్రెస్ ది సేవతో కూడిన ఉద్యోగం.

ఆధునిక పరిజ్ఞానంతో కూడిన శిక్షణతో నేరాలకు అడ్డుకట్ట

ఏటా పోలీసు ఉద్యోగాల భర్తీ.....పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వ ప్రాధాన్యం : మంత్రి సవిత .

ఘనంగా జంతులూరు లోని 14వ బెటాలియన్ లో పాసింగ్ అవుట్ పెరేడ్.







మన గడ్డ నుంచే

# పరిషత్ పాలన..!!



......ప్రజలకు మరింత చేరువగా పరిపాలన

.....కొత్తచెరువులో నూతన శ్రీసత్యసాయి జిల్లా పరిషత్ కార్యాలయం ప్రారంభించిన మంత్రి సవిత.

త్వరలోనే అన్ని శాఖల జిల్లా కార్యాలయాల నిర్మాణాలు పూర్తి చేస్తాం.

పాల్గొన్న... కలెక్టర్ శ్యాంప్రసాద్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి.




**కొత్తచెరువు సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం.**

ప్రజలకు మెరుగైన పాలన, ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవితమ్మ అన్నారు. కొత్తచెరువులో నూతనంగా నిర్మించిన శ్రీసత్యసాయి జిల్లా పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం మంత్రి సవితమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూర రెడ్డి, - మిగతా3లో

24/7 నిఘా నీడలో

# ఈవిఎమ్‌లు..!!

.....ఈవీఎం గోదాము వద్ద నిరంతరం పటిష్టమైన నిఘా ఉండాలి.

.....ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ధర్మవరం మార్కెట్ యార్డ్‌లోని ఈవీఎం గోదాము త్రైమాసిక తనిఖీ : జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్.

**ధర్మవరం,సెప్టెంబర్,25: సీమ వార్త సాయంత్రం.**



జిల్లాకు కేటాయించిన ఈవీఎంలను భద్రపరిచిన గోదాము వద్ద 24/7 పటిష్టమైన భద్రత, నిరంతర నిఘా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ అధికారులను ఆదేశించారు.కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న త్రైమాసిక నిత్య తనిఖీల్లో భాగంగా, శుక్రవారం ధర్మవరం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదామును రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా గోదాము వద్ద అమలు చేస్తున్న భద్రతా చర్యలు, సీసీ కెమెరాల పనితీరు, రక్షణ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం గోదాము భద్రత, నిర్వహణకు సంబంధించి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు కోరిన పలు వివరాలపై, వారి అడిగిన సందేహాలకు కలెక్టర్ స్పష్టమైన సమాధానాలు ఇచ్చి నివృత్తి చేశారు.ఈ తనిఖీ కార్యక్రమంలో ధర్మవరం ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి , ధర్మవరం తహసీల్దార్ దేవరాజు, రెవెన్యూ సిబ్బంది మరియు వివిధ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు



# మన గడ్డ నుంచే పరిషత్ పాలన..!!



-మొదటిపేజీ తరువాయి

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ.. నూతన జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లా పరిషత్ కార్యాలయం అందుబాటులోకి రావడం ద్వారా పరిపాలనా కార్యకలాపాలు మరింత సులభతరం అవుతాయని తెలిపారు. గతంలో ఉమ్మడి జిల్లాలోనే జిల్లా పరిషత్ కార్యాలయాలు ఉండేవని, ప్రస్తుతం శ్రీసత్యసాయి జిల్లాకు ప్రత్యేకంగా నూతన కార్యాలయం అందుబాటులోకి రావడం సంతోషకరమన్నారు. త్వరలోనే జిల్లాకు సంబంధించిన ఇతర కార్యాలయాల నిర్మాణాన్ని కూడా పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు.నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో సుమారు47 మంది అధికారులు విధులు నిర్వహించే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. దీంతో జిల్లా పరిషత్ పరిపాలన ప్రజలకు మరింత చేరువగా, సమర్థవంతంగా కొనసాగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి సులభంగా తీసుకెళ్లేందుకు, ప్రభుత్వ సేవలను వేగంగా పొందేందుకు ఈ కార్యాలయం ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, మౌలిక వసతుల అభివృద్ధికి జిల్లా పరిషత్ ద్వారా మరింత ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. వీఎస్‌జీఆర్ఎం ద్వారా అందుతున్న నిధులతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, గతంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో కూడా పలు అభివృద్ధి పనులను పూర్తి చేశామని తెలిపారు.గత ప్రభుత్వ హయాంలో పంచాయతీలకు సంబంధించిన నిధులు పక్కదారి పట్టాయని ఆరోపించిన మంత్రి సవితమ్మ, ప్రస్తుతం ఆర్థిక సమస్యలు ఉన్నప్పటికీ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు.తాగునీటి సమస్యను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి అన్నారు. ఎల్‌నినో ప్రభావంతో ఎక్కడా తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు తాగునీరు అందుబాటులో ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాకు ప్రత్యేకమైన పారిశ్రామిక, మౌలిక వసతుల అవకాశాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. జిల్లాలో కియా వంటి అంతర్జాతీయ స్థాయి దిగ్గజ కంపెనీలు ఉన్నాయని, గొల్లపల్లి రిజర్వాయర్ వంటి కీలక మౌలిక వసతులు కూడా జిల్లాలో ఉన్నాయని పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న పారిశ్రామిక, మౌలిక వనరులను సమర్థంగా వినియోగించుకుని మరింత అభివృద్ధి సాధించాల్సిన అవసరం ఉందన్నారు. భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు, పరిశ్రమలు వచ్చేలా అవసరమైన మౌలిక వసతులను అభివృద్ధి చేయాలని తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి వాటికి అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. అధికారులు ప్రజలతో మమేకమై పనిచేయాలని, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే మరింత మెరుగైన ఫలితాలు సాధించవచ్చని అన్నారు.సత్యసాయి జిల్లా అభివృద్ధిలో అన్ని రంగాల్లో ముందంజలో ఉండాలని, రాష్ట్రంలోనే జిల్లాను అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమష్టిగా కృషి చేయాలని మంత్రి సవితమ్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, జిల్లా పరిషత్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## లాండర్లో .... కాఖీల కర్తవ్యం బేష్ ..!!

**బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం.**

శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకమని, వారి సేవలు సమాజానికి ఆదర్శమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. పోలీసుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందన్నారు. జాబ్ క్యాలెండర్ ప్రతి ఏటా పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని వెల్లడించారు. శుక్రవారం బుక్కరాయసముద్రం మండలం, జంతులూరు లోని 14వ బెటాలియన్ నందు ఏపీఎస్పీఎస్ సీటీపీసీ 2025-26 బ్యాచ్ కు చెందిన 187 మంది శిక్షణార్థుల పాసింగ్ అవుట్ పెరేడ్ కార్యక్రమానికి మంత్రి సవిత ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పోలీసు ఉద్యోగం బాధ్యాయుతమైనదన్నారు. పగలు-రాత్రి, ఎండ-వాన తేడా లేకుండా విధులు నిర్వర్తించడం పోలీసుల నిత్యజీవితంలో భాగమన్నారు. సమాజంలో శాంతిభద్రతలను కాపాడుతూ, ప్రజలకు రక్షణ రేయింబవళ్లు కృషి చేస్తుంటారన్నారు. పోలీసులు ఫ్రెండ్లీ పోలీసింగ్‌ను సమర్థవంతంగా అమలు చేస్తూ పోలీస్ స్టేషన్లకు వచ్చే ప్రజల సమస్యలను ఓర్పుతో విని, వారి సమస్యలు పరిష్కరించేందుకు కృషి విధానం అభినందనీయమన్నారు. ఏ సమాజమైతే ప్రశాంతంగా నిద్రపోతుందో అక్కడ పోలీస్ వ్యవస్థ బలంగా ఉన్నట్లు అర్థమన్నారు. కష్టం వచ్చినా, భయం వచ్చినా, పండగలు వచ్చిన ప్రజలు పోలీసుల కోసం చూస్తారన్నారు. పక్కన పోలీసు ఉంటే ప్రశాంతంగా గుండెల మీద చెయ్యి వేసుకుని కాలం గడుపుతామన్నారు. ఇది పోలీసులపై ప్రజలకు ఉన్న నమ్మకమన్నారు. ఖాకీ డ్రెస్ ఉద్యోగం బాధ్యాయుతమైనదని, ఏ ఉద్యోగానికైనా ఒక టైమ్ ఉంటుందని, పోలీసులు మాత్రం ఎప్పుడూ 24 గంటలు ఉద్యోగంలోనే ఉంటారని మంత్రి సవిత కొనియాడారు.

**ఏటా పోలీసు ఉద్యోగాల భర్తీ**

ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని, ఆ క్యాలెండర్ లో భాగంగా పోలీసు ఉద్యోగాలు భర్తీ చేస్తామని మంత్రి సవిత తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6,100 పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. త్వరలో 2,050 ఎస్ఐ, కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేయనున్నామన్నారు. తమది ప్రభుత్వం ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానాన్ని ప్రోత్సహిస్తోందని మంత్రిసవిత తెలిపారు.

**పోలీసుల సంక్షేమానికి పెద్దపీట**

పోలీసుల సంక్షేమానికి, భద్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని మంత్రి సవిత తెలిపారు. 2026-27 బడ్జెట్లో రూ.9,165 కోట్ల నిధులను కేటాయించామన్నారు. కానిస్టేబుల్ నుంచి డీజీపీ స్థాయి అధికారి వరకు రూ.20 లక్షల నుంచి రూ.45 లక్షల వరకు బీమా కవరేజ్ ఇస్తున్నామన్నారు. పోలీసులకు టీఏ,డీఏ మెడికల్ రీయంబర్స్ మెంట్ బకాయిలు చెల్లిస్తున్నామన్నారు. ఈ నెలలోనే రెండు డిఏ లు కూడా చెల్లించామని తెలిపారు. గతంలో శిక్షణా సమయంలో ట్రైనీ కానిస్టేబుళ్లకు రూ.4,500 ఇచ్చేవారని, కూటమి ప్రభుత్వం రాగానే స్టైఫండ్ ను ఏకంగా రూ.12 వేలకు పెంచామని మంత్రి సవిత తెలిపారు.

**స్మార్ట్ పోలీసులుగా ఎదగండి...**

పోలీసు సేవ అనేది అధికారాన్ని ప్రదర్శించే వేదిక కాదని, అది బాధ్యతను నిర్వర్తించే అవకాశమని మంత్రి సవిత తెలిపారు. ప్రతి పౌరుడూ కష్టకాలంలో ఆశ్రయించే సంస్థ పోలీసు శాఖ అని, కొత్తగా విధుల్లోకి చేరుతున్నవారిలో మానవత్వం, నిష్పాక్షికత, నిర్ణయాలలో న్యాయం ప్రతిబింబించాలన్నారు. నేటి ప్రపంచం వేగంగా మారుతోందని, సాధారణ నేరాలతో పాటు సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు, డిజిటల్ నేరాలు పెరుగుతున్నాయని అన్నారు. ఈ సవాళ్లను ఎదుర్కొనేందుకు ఇచ్చిన ఆధునిక శిక్షణను సద్వినియోగంచేసుకుని, స్మార్ట్ పోలీసులుగా ఎదగాలని మంత్రి సవిత ఆకాంక్షించారు. పోలీసు విధుల్లోకి చేరుతున్న కానిస్టేబుళ్లకు, వారి తల్లిదండ్రులకు మంత్రి సవిత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు శ్రావణి, ఇతర పోలీసు అధికారులు, శిక్షణ పొందని కానిస్టేబుళ్లు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పల్లెల్లో పౌష్టికాహార మాసోత్సవాలు.

**సిరగం వాండ్ల పల్లి, ఎర్రయ్య గారి పల్లి గ్రామాల్లో కార్యక్రమాలు.**

**ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ శాంత లక్ష్మి**

**సూపర్వైజర్ మంజుల ఆధ్వర్యంలో కార్యక్రమాలు.**



**గోరంట్ల సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం బుదిలీ సెక్టార్ సిరగం వాండ్ల పల్లి,ఎర్రయ్య గారి పల్లి, అంగన్వాడీ కేంద్రాల నందు ప్రాజెక్టు సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవశీ, 9 వ జాతీయ పౌష్టికాహార మాషోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది..చిన్నారుల లో ఆరోగ్యం తో పాటు ఆటపాట లు శారీరకంగా మానసికంగా, సామాజిక అభివృద్ధి జరగాలి అంటే ఈ పోషక ఆహారం చాలా అవసరం.ఆహారం లో వైవిధ్యత తో కూడిన ఆహారాన్ని తీసుకోవాలి అని,,ప్రతి రోజు సమతులమైన ఆహారాన్ని తీసుకోవాలని, నిత్యం మనం తినే ఆహారం లో తప్పనిసరిగా ఆకుకూరలు,కూరగాయలు, పప్పు దినుసులు, చిరు ధాన్యాలు తీసుకోవాలని, అంగన్వాడీ కేంద్రాల నుంచి లభించే పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలని తెలియ చేయటం జరిగింది. గర్భవతి గా వున్నప్పటి నుంచే మంచి ఆహారం తీసుకోవడం వల్ల పుట్టే బిడ్డ ఆరోగ్యంగా పుడుతుంది,,బిడ్డ ఎదిగిన తర్వాత కూడా అనారోగ్య సమస్యల బారిన పడకుండ వుండగలుగుతారు.,ఈ అంగన్వాడీ కేంద్రాల నందు పౌష్టికాహార ఎక్సహిబిషన్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమం తో పాటు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.సీడీపీఓ చిన్నారులకు నులి పురుగుల టాబ్లెట్స్ వేయటం జరిగింది..కార్యక్రమానికి సూపెర్వైసర్ మంజుల ,స్కూల్ టీచర్ లు ప్రభాకర్,అయ్యప్ప నాయక్,గీతా వాణి, కూటమి నాయకులు నీలకంట రెడ్డి, వెంకట రాముడు, ఆనంద్,రామాంజనేయులు, ఆశా కార్యకర్త శబరి, అంగన్వాడీ టీచర్ భార్గవి,నశీజమ్మ,హెల్పర్ సుమలత,అమ్మా జాన్, గర్భిణులు, బాలింత లు, వూరి గ్రామ ప్రజలు, లబ్ధిదారులు పాల్గొనడం జరిగింది.

## వర్షానికి అనుకూలమైన పంటలే సాగు చేద్దాం.

**వ్యవసాయ శాఖ కార్యాలయంలో... సబ్సిడీలో రైతులకు ఉలవలు పంపిణీ.**

**టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి చేతుల మీదుగా రైతులకు అందజేత.**



**గోరంట్ల సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం.** ఎలినో ప్రభావం వల్ల ప్రధాన పంటల సాగు విస్తీర్ణం కొంతమేర తగ్గినది. అందుకు గాను ప్రత్యామ్నాయంగా ఇప్పుడు పడుతున్న వర్షలకు ప్రత్యామ్నాయంగా ఉలవలు పంపిణీ చేపట్టడం జరుగుతోందని మండల వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ తెలిపారు. ఉలవల పంపిణీ కార్యక్రమాలకు టిడిపి మండల కన్వీనర్ బాలకృష్ణ చౌదరి, టిడిపి జిల్లా కార్యదర్శి నరేష్ లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమాల సందర్భంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ విస్తీర్ణం సాగులోకి రావడానికి ఎక్కడ కూడా బీడు భూములు లేకుండా అన్ని భూములలో సాగులోకి తీసుకొని రావడానికి దీని ద్వారా రైతులకు కొంతమేర దిగుబడి రావడంతో పాటు పశుగ్రాసం కూడా ఉపయోగ పడుతుందన్నారు.ఇందుకుగాను అన్ని రైతు సేవ కేంద్రాల్లో పంపిణీ ప్రారంభమైనట్లు తెలిపారు. ఆసక్తి ఉన్న రైతులు పట్టా దారుని పాస్ బుక్ మరియు ఆధార్ కార్డు తీసుకొని సంబంధించిన రైతు సేవ కేంద్రాల్లో తీసుకోవాలన్నారు.

**ప్రభుత్వ సబ్సిడీ లో భాగంగా**

పూర్తి ధర(10ఎస్త్ర) 740 రూపాయలు, సబ్సిడీ 592 రూపాయలు,సబ్సిడీ పోను రైతు వాటాగా 148 రూపాయలు చెల్లించి సంబంధించిన రైతు సేవ కేంద్రాలలో తీసుకోవాలని తెలిపారు. మండల వ్యాప్తంగా 600 కింటాలు ఇండియన్ పెట్టడం జరిగిందని,అందులో శుక్రవారం గాను 352 క్వింటాలు మండలంలోని రైతు సేవ కేంద్రాల్లో వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గంగాధర, నాగే నాయక్, మేకల జయరాం, మాజీ సర్పంచ్ ఉత్తమ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి,వానవోలు సింగిల్ విండో అధ్యక్షులు పాయల రమణ, చింతా రామచంద్ర రెడ్డి,గుంటి పల్లి ఈశ్వర తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తులకు.. కుల బంధువులు ఘన సన్మానం



**లేపాక్షి సెప్టెంబర్ 25 సీమ వార్త సాయంకాలం :** భారతీయ జనతా పార్టీ ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా నియమి తులైన భాగ్యమ్మ, సిరి కల్చర్ స్టేట్ కన్వీనర్ గా నియమితులైన ఈడిగ ఆదిమూర్తి లను శుక్రవారం హిందూపురంఈడిగ భవన్ లో లేపాక్షి మండల ఈడిగ కులస్తులు ఘనంగా సత్కరించారు. భారతీయ జనతా పార్టీ గౌడ కులస్తు లను ఎంతో అభినందనీయమని కొనియాడారు. పార్టీ బలోపేతం చేయడంతో పాటు, ఈడిగ కులస్తుల అభివృద్ధికి పదవులు పొందిన వారికి కృషి చేయా లని కుల బాంధ వులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంచిసముద్రం చంద్రశేఖర్ గౌడ్, గలీబిపల్లి శివశంకర్ గౌడ్ లేపాక్షి బాలాజీ గౌడ్, ఈడిగ ఆంజ నప్ప, సరస్వతమ్మ, మైదుగోళం మంజు, కొండూరు సూరి, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీతో ఉలవలు పంపిణీ



**లేపాక్షి సెప్టెంబర్ 25 సీమ వార్త సాయంకాలం :** మండల రైతులకు అన్ని రైతు సేవా కేంద్రాల ద్వారా సకాలంలో వర్షాలు కురవక ప్రధాన పంటలు సాగు చేయలేకపోయిన రైతులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయంగా 80 శాతం రాయి తీతో ఉలవలు అందుబాటులోకి తెచ్చింది. లేపాక్షి మండలంలోని 11 రైతు సేవా కేంద్రాల్లో ఉలవ విత్తనాల పంపిణీ ప్రారంభిం చినట్లు మండల వ్యవసాయ అధికారి శ్రీలత తెలిపారు. మండలానికి మొత్తం 300 క్వింటాళ్ల ఉలవలు కేటాయించారని , అన్ని రైతు సేవా కేంద్రాల్లో ఇప్పటికే సిద్ధంగా ఉంచడం జరిగింది. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు కీలక సూచనలు గత రెండు రోజు లుగా మండలంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షపాతం నమోదవుతున్నందున ఇప్పటివరకు పంటలు సాగు చేయని రైతులు సబ్సిడీ లో అందజేస్తున్న ఉలవలు తీసుకొని పంటలు సాగే చేసుకోవాలని సూచించారు. రాయితీ విత్తనాల కోసం సంబంధిత రైతు సేవా కేంద్రానికి పట్టాదారు పాసు పుస్తకం, ఆధార్ కార్డు, రిజిస్టర్డ్ సెల్‌ఫోన్ తీసుకు రావాలన్నారు. ఈ-పంట నమోదు తప్పనిసరి రాయితీపై తీసుకున్న ఉలవ విత్తనాలను తప్పని సరిగా తమ పొలాల్లో సాగు చేసి, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఈ- పంట నమోదు చేయించుకోవాలన్నారు.

## జర్నలిస్ట్ జిల్లా నాయకుడు ధర్మారెడ్డి ని సన్మానించిన బిజెపి నాయకులు.

**....పాత్రికేయుల హక్కుల కోసం పోరాడుతా... ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు గుమ్మల ధర్మా రెడ్డి.**

**ఆమడగూరు సెప్టెంబర్ 26 సీమ వార్త. సాయంత్రం** ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ( ఏపీడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ సభ్యులు గా నూతనంగా ఎంపికైన సాక్షి రిపోర్టర్ గుమ్మల ధర్మా రెడ్డిని శుక్రవారం భారతీయ జనతా పార్టీ ( బిజెపి ) నాయకులు దృశ్యాలవ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా చింతా శరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గత 15 సంవత్సరములుగా ధర్మారెడ్డి పాత్రికేయ రంగంలో విశిష్ట సేవలను అందించి నేడు సత్య సాయి జిల్లా ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎంపిక కావడం సంతోషకర మన్నారు.ధర్మారెడ్డి మరిన్ని పదవులు అలంకరించాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత ధర్మా రెడ్డి మాట్లాడుతూ విధి నిర్వహణలో జర్నలిస్ట్ లు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం గళం విప్పుతానని పాత్రికేయుల హక్కుల కోసం ప్రభుత్వంపై రాజీలేని పోరాటానికి సిద్ధమన్నారు. పాత్రికేయులు కు ప్రభుత్వం నుంచి అందాల్సిన అక్రిడేషన్ కార్డులు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు, ఇంటి స్థలాలు, ఇతర సంక్షేమ పథకాలు అందేలా ఏపీడబ్ల్యూజేఎఫ్ గట్టిగా కృషి చేస్తుందన్నారు పాత్రికేయులు అందరూ ఐక్యంగా సమస్యల పరిష్కారానికి కలిసికట్టుగా ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్ కుమార్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు మేకల శ్రీనివాసులు, కౌలు రైతు రాష్ట్ర కో కన్వీనర్ హనుమంత రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఇందుకూరి సురేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు వేమనా రాయణ, డాక్టర్ సమరం, సుబ్బిరెడ్డి, పాత్రికేయ సోదరులు , తదితరులు పాల్గొన్నారు.

## లేపాక్షి మండలంలో అవని ప్లాంటేషన్‌ను ప్రారంభించిన నాయకులు

**పచ్చదనాన్ని పెంపొందించడం, పర్యావరణ పరి రక్షణకు కృషి**





**లేపాక్షి సెప్టెంబర్ 25 సీమ వార్త సాయంకాలం :** హిందూపురం శాసన సభ్యులునందమూరి బాలకృష్ణఆదేశాల మేరకు వీబీ రాంజీ పథకం...అవని ప్లాంటేషన్ కార్య క్రమంలో భాగంగా లేపాక్షి మండల వ్యాప్తంగా రోడ్లకు ఇరువైపులా మొక్క లు నాటే కార్యక్ర మానికి ఎమ్మెల్యే వ్యక్తి గత కార్యదర్శి వీరయ్య, మండల అధికారులు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా శు క్రవారం లేపాక్షి చెరువు కట్ట నుంచి కుర్లపల్లి వరకు, అలాగే బిసలమనేపల్లి పంచాయతీ పరిధి లోని వెంకటాపురం రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.మండల వ్యాప్తంగా పచ్చ దనాన్ని పెంపొందిం చడం, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయడం, రహదా రుల వెంట ఆహ్లాదక రమైన వాతావర ణాన్ని కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని కొనసాగించనున్నట్లు తెలుగుదేశం పార్టీ లేపాక్షి మండల కన్వీనర్ అభిలాష్ తెలిపారు.కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి ఆనంద్ కుమార్,ఉపాధ్యక్షులు మారుతీ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ లేపాక్షి పంచాయతీ అధ్యక్షులుగోవిందు, ఆయకట్టుఅధ్యక్షులు సీటీ ఆంజనే యులు, గంగిరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిష్టప్ప, వీరశేఖర్, శంకర్, సదశివ రెడ్డి,వెంకటేష్,లక్ష్మీనారాయణ రెడ్డి, శ్రీరామప్ప రాజ శేఖరరెడ్డి,నాగరాజు, సతీష్ నరసింహప్ప, ప్రకాష్, తెలుగుదేశం నరసింహప్ప, నరసింహామూర్తి,షేక్షవాలి, శ్రీరామరెడ్డి,లక్ష్మీనారాయణ, సంజీవ్, అశ్వర్థప్ప, నారాయణప్ప, రామచంద్ర, విజయ్, నరసప్ప, చంద్రశేఖర్, అంజి, నందిష్, అశోక్, నిజాముద్దీన్, ఆదినారాయణ, నరేష్, అంజినప్ప, ప్రజలు,పార్టీ నాయ కులు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు డివార్మింగ్ మాత్రలు పంపిణీ



**లేపాక్షి సెప్టెంబర్ 25 సీమ వార్త సాయంకాలం :** మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు పాఠశా లలు విద్యార్థులకు, అంగన్వాడి కేంద్రా లలోని చిన్నారు లకు శుక్రవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది డివార్మింగ్ మాత్రలు వేయడం జరిగింది. వైద్య సిబ్బంది మాట్లా డుతూ విద్యార్థుల లో నివారణ కోసం డివార్మింగ్ మాత్రలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో నులి పురుగు వారు ఆరోగ్యకరంగా, శారీరకంగా ఎదుగుదలకు నోచుకోలేరన్నారు. అందుకోసమే ప్రతి విద్యార్థికి ఈ మాత్రలు వేయడం జరుగుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీమ వార్త సాయంకాలం
శుక్రవారం 25
సెప్టెంబర్ 2026

## గురువులను అవమానించిన వైసీపీ నేతల తీరు సిగ్గుచేటు.

**....రాష్ట్ర కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ.**



**మడకశిర సెప్టెంబర్ 25 సీమ వార్త సాయంకాలం** తాడేపల్లిలో ఉపాధ్యాయులను అవమానపరిచిన వైసీపీ నాయకుల చర్యను తీవ్రంగా ఖండిస్తున్నాను.చదువు చెప్పే గురువును గౌరవించడం మన సంస్కృతి. అలాంటి గురువులను రోడ్డు మీద అవమానించడం వైసీపీ సంస్కృతి ఏంటో మరోసారి బయటపడింది. వైసీపీ హయాంలోనే ఉపాధ్యాయులను అనేక రకాలుగా ఇబ్బంది పెట్టారు. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నా వారి అహంకారం తగ్గలేదు.విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయుల గౌరవాన్ని పెంచేలా మెగా డీఎస్సీ, టీచర్ల బదిలీల్లో పారదర్శకత తెస్తుంటే, వైసీపీ మాత్రం వారిని అవమానిస్తోంది. ప్రజలందరూ దీన్ని గమనిస్తున్నారు. వైసీపీ నేతలు వెంటనే ఉపాధ్యాయులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి. అని కుంచితిఒక్కలుగా రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

## గలిబిపల్లిలో పొలం పిలుస్తోంది

రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి కృష్ణయ్య





**లేపాక్షి మరి 25 సీమ వార్త సాయంకాలం :** లేపాక్షి మండలంలోని గలిబిపల్లి గ్రామంలో శుక్రవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వ హించడం జరిగింది. ఈ కార్యాక్రమనికి జిల్లా వ్యవసాయ అధికారి జీ. కృష్ణయ్య హాజర య్యారు. ఈ కార్యాక్రమంలో రైతులకు మొక్క జొన్నలో వచ్చే ఎండు తెగులు ను అరికట్టడానికి పంట మార్పిడి చేసుకో వాలని సూచిం చారు. అలాగే ట్రైకోడెర్మ విరిడీ ని నేలలో పశువుల ఎరువుతో కలిపి వేసుకోవాలి, ఎండు తెగులును తట్టుకొనే రకాలను విత్తుకో వాలని తెలియ జేశారు. ఎల్ ని నో ప్రభావాన్ని ఎదురు కొంటానికీ ఆరుతడి పంటలైన పెసర, మినుము, ఉలవ, జొన్న, సజ్జ, కొర్రలను సాగుచే యాలని రైతులకు సూచించారు. నీటిని ఎక్కువ వృధా కాకుండా సూక్ష్మ నీటి పారుదల పద్ధతులను పాటించాలి. అలాగే పిఎండిఏస్, విత్తన గులికలగా మార్చి విత్తుకోవాలి అని తెలిపారు.ఈ కార్య క్రమంలోవ్యవసాయ విస్తరణ అధికారులు మహేష్, శరత్,రైతు సేవ కేంద్రం సిబ్బంది విజయ్ కుమార్, రైతులుపాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం లో ఘనంగా "ఉత్స వం" కార్యక్రమం





**లేపాక్షి : సెప్టెంబర్ 25 సీమ వార్త సాయంకాలం** లేపాక్షి మండలం లోని చోళ సముద్రం పరిధిలో శనివారం మినీ అంగన్వాడీ కేంద్రంలో ఉత్సవం కార్యక్రమం ఘనం గా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ వరలక్ష్మి, సూపర్ వైజర్ శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించగా..ముఖ్య అతిథిగా బీజేపీ మహిళామోర్చా జిల్లా ప్రధాన కార్య దర్శి ఎన్. హేమశ్రీ హాజరయ్యారు. ఈ సందర్భంగా హేమశ్రీ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంమహిళలు, బాలికల పై ప్రత్యేక శ్రద్ధతో ఆరోగ్యం, భద్రత, పోషణ కు కట్టబడి అనేక పథకాలు అందిస్తా యని తెలియ జేశారు. అంతే కాకుండామనమందరం కలిసి బాల్య వివాహాలను ఆపాలి అని తెలియజేశారు. అలాగే ముందస్తు ప్రసవాలను అంద రూ కలిసి అరికట్టా లని, ఆడ పిల్లలందరూ తప్పని సరిగా చదువు కోవాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా సీడీ పీఓ మాట్లాడుతూ సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 7 వరకు అంగన్వాడీ కేంద్రాలలో పిల్లలు, తల్లులకు పోష కాహారం, ఆరోగ్యంపై అవగాహన కార్య క్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రంలోపనిచేస్తున్న వర్కర్లు, హెల్పర్ల సేవలను కొనియా డుతూ వారిని ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, మహిళలు పాల్గొన్నారు.

# మోడీ 25 ఏళ్ల పాలనకు అభినందనగా...

# జనం మధ్య ఉత్సవాలు.






...కొండాపురం గ్రామంలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం

.....మోడీ 25 ఏళ్ల ప్రజా సేవ సందర్భంగా...అంగన్వాడి కార్యకర్తలకు సన్మానం.

.... బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ, జిల్లా నేత శ్రీనివాసులు చేతుల మీదుగా సత్కారం.

.... ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిడిపిఓ శాంత లక్ష్మి.

**గోరంట్ల సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల మండలం కొండాపురం గ్రామంలో అంగన్వాడీ ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల ప్రజా సేవను పురస్కరించుకుని, భారతీయ జనతా పార్టీ నాయకుల సహకారంతో సోమందేపల్లి ప్రాజెక్టు సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి, గోరంట్ల మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీనివాసులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,బీజేపీ కొండాపురం పంచాయతీ ఇన్‌చార్జి ముద్దుకృష్ణ, టీడీపీ నాయకులు గాజుల వేణుగోపాల్, నరసింహులు, సురేష్, ఆదినారాయణ, హరి, క్రిష్టప్ప, బీజేపీ నేతలు వెంకటాచలం, పార్వతిబాయి, శాంతమ్మ, అంగన్వాడీ కార్యకర్తలు, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సీడీపీఓ డాక్టర్ శాంతలక్ష్మి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను వివరించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ఎదుగుదల పర్యవేక్షణతో పాటు 3--6 సంవత్సరాల పిల్లలకు ప్రీ-స్కూల్ విద్య, ప్రారంభ బాల్య సంరక్షణపై అంగన్వాడీ కేంద్రాలు ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నాయని తెలిపారు. బీజేపీ నాయకులు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2001లో గుజరాత్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి ప్రభుత్వాధినేతగా 25వ సంవత్సరంలోకి ప్రవేశించిన విషయాన్ని ప్రస్తావించారు. ప్రజా సంక్షేమం, అభివృద్ధి, మహిళలు మరియు చిన్నారుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల గురించి వివరించారఅంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్య, పోషణ మరియు ఆరోగ్య అవగాహన, ఆరోగ్య పరీక్షలు, టీకాలు, అవసరమైన వారికి రిఫరల్ సేవలు వంటి పలు సేవలు అందుతున్నాయని కార్యక్రమంలో వివరించారు. ఈ సందర్భంగా కొండాపురం గ్రామానికి చెందిన అంగన్వాడీ కార్యకర్తలు దేవసేన, గీతమ్మ, భారతి, హెల్త్ సిబ్బంది మౌనిక, రాజేశ్వరి, రుక్మిణి, ఆశా కార్యకర్త లక్ష్మిలను బీజేపీ నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించి, బహుమతులు అందజేశారు. అంగన్వాడీ కేంద్రాలు గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య మరియు తల్లుల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని కార్యక్రమంలో పాల్గొన్న వారు పేర్కొన్నారు. ఈ అంగన్వాడీ ఉత్సవంలో కొండాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బీమా పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

.....స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ డి బి చీఫ్ మేనేజర్ గోపాలకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ నాయక్



**కదిరి, సెప్టెంబర్ 25: సీమ వార్త సాయంత్రం.** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఏ డి బి ఖాతాదారులు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (్రమీమీద్), ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (్రవీజీజీద్) పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కదిరి ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ గోపాలకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ అరవింద్ నాయక్ సూచించారు. కదిరి మండలం కదిరికుంట్లపల్లి గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీ డి.కృష్ణప్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా కృష్ణప్పకు ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన చేయించిన విషయాన్ని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ యుగంధర్ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అనంతరం కుటుంబ సభ్యుల సహకారంతో అవసరమైన పత్రాలను సమర్పించగా, బీమా క్లెయిమ్ మొత్తం కృష్ణప్ప నామిని డి.గంగాదేవి ఖాతాలో 2 లక్షల రూపాయలు జమైంది.ఈ సందర్భంగా శుక్రవారం కదిరి ఎస్‌బీఐలో నిర్వహించిన కార్యక్రమంలో బీమా క్లెయిమ్‌కు సంబంధించిన డమ్మీ చెక్కును చీఫ్ మేనేజర్ గోపాలకృష్ణ నామిని డి.గంగాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ తక్కువ ప్రీమియంతో కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే బీమా పథకాలను ప్రతి ఖాతాదారుడు వినియోగించుకోవాలని సూచించారు. ఎస్‌బీఐ అందిస్తున్న ప్రమాద బీమా పథకాలను కూడా అర్హులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.కార్యక్రమంలో ఎస్‌బీఐ ఏడబ్ల్యూఓ వంశీకృష్ణ, డిప్యూటీ మేనేజర్ నరసింహమూర్తి, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ వీర మారుతి, నారాయణ, మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పదో రోజుకు చేరిన వీఆర్ఏల సమ్మె



**బొమ్మనహాళ్, సెప్టెంబర్ 25 (సీమవార్త) సాయంత్రం :** తమ సమస్యలు పరిష్కరించాలంటూ గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏలు) చేపట్టిన నిరవధిక సమ్మె పదో రోజుకు చేరింది. ఈ సందర్భంగా వీఆర్ఏలు తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయడంతో పాటు ప్రస్తుతం టెంపరరీగా పనిచేస్తున్న వీఆర్ఏలను పర్మనెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తమ సమస్యలు పరిష్కరించే నాకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏలు అధ్యక్షుడు మా రుతి రవి వన్నూరు స్వామి కీర్తి అరుణ పోతురాజు ప్రేమ్ బాసయ్య రామకృష్ణ వీరేష్ చంద్రహాస్ పాల్గొన్నారు.

## విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ



**బొమ్మనహాల్, సెప్టెంబర్ 25 (సీమవార్త) సాయంత్రం:** శ్రీధరగట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో శుక్రవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బంది విద్యార్థులకు నులిపురుగుల వల్ల కలిగే అనారోగ్య సమస్యలపై అవగాహన కల్పించారు. శుభ్రంగా కడగని కూరగాయలను తినడం, పాదరక్షలు లేకుండా బహిరంగ ప్రదేశాల్లో తిరగడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం వల్ల నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించే అవకాశం ఉందని తెలిపారు. వీటి కారణంగా రక్తహీనత, ఆకలి మందగించడం, అజీర్ణం, వాంతులు, శారీరక ఎదుగుదల లోపించడం వంటి సమస్యలు తలెత్తవచ్చని వివరించారు. నులిపురుగుల నివారణకు విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలను అందించారు. ఒకటి నుండి రెండు సంవత్సరాలు వయసు వరకు 250 మిల్లి గ్రామంలో మూడు నుంచి 19 సంవత్సరాలు వరకు 400 మిల్లి గ్రామంలో అల్బెండజోల్ మందును విద్యార్థులకు భోజనం తర్వాత ఇవ్వడం జరుగుతుంది.ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, ఆరోగ్య కార్యకర్త వెంకటరమణ, ఆశా కార్యకర్త గంగమ్మ పాల్గొన్నారు.

## దళిత వాడలో అంగన్వాడీ ఉత్సవం.

**హాజరై కార్యక్రమాలు నిర్వహించిన... బిజెపి మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ.**



**గోరంట్ల సెప్టెంబర్ 26 సీమ వార్త సాయంత్రం.** గోరంట్ల సెక్టార్ లోని గోరంట్ల మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడీ కేంద్రం లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 25 సంవత్సరాల సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలను నిర్వహించారు. అంగన్వాడి ఉత్సవం కార్యక్రమంలో భాగంగా బీజేపీ మండల అధ్యక్షులు లక్ష్మీనారాయణ మరియు మండల కన్వీనర్ శ్రీనివాస్, అజ్మీత్ ఉల్లా, శంకరప్ప సీడీపీఓ డాక్టర్ శాంత లక్ష్మి . ఆధ్వర్యంలో అంగన్వాడి ఉత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి గర్భవతులు , బాలింతలు, గ్రామ ప్రజలు హాజరయ్యారు.వీరికి కేంద్రం అందిస్తున్న సేవలు గురించి పి ఎం ఎం బి వై కిట్ , బాలామృతం ,బాలసంజీవని కిట్ వాటిలో ఉండే పోషకవిలువలు గురించి తెలియజేశారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీ కార్యకర్తలను బిజెపి నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ శంకరమ్మ అంగన్వాడీ లు హాజరయ్యారు.

## జనసేన జెండా ఆవిష్కరణకు... చిలకంకు ఆహ్వానం.

**పాల్గొన్న గోరంట్ల మండల జనసేన నాయకులు... సురేష్, చిలమత్తూరి వెంకటేష్, అనిల్ కుమార్ యాదవ్,**



**గోరంట్ల సెప్టెంబర్ 26 సీమ వార్త.** జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ని ఆయన నివాసంలో కలిసి ఈనెల 27 వ తేదీ న ఆదివారం గోరంట్ల మండలం మందలపల్లి పంచాయతీ మందలపల్లి గ్రామంలో జనసేన పార్టీ జెండా ఆవిష్కరణకు ముఖ్య అతిథిగా విచ్చేయాలని కోరిన గోరంట్ల మండల జనసేన నాయకులు ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతరం జిల్లా కార్యదర్శి సురేష్ ఉమ్మడి అనంతపురం జిల్లా సంయుక్త కార్యదర్శి చిలమత్తూరి వెంకటేష్ పెనుగొండ నియోజకవర్గ నాయకుడు అనిల్ కుమార్ మండల నాయకులు రమేష్ రామంజి తదితరులు పాల్గొన్నారు

Printed, Pulished, Owned by BEEREA ESWARAYYA & Printed at M/S ESWAR Offset Printers D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P.
RNI No: APTEL /25/A2860 & Published at D.No. 1-1756, Chowdeswary Colony, Gorantla, Sri Sathya Sai (Dt)A.P. Editor B. ESWARAYYA Cell :9490860881